విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

నేడు కామినేని భాస్కరరావు సంస్మరణ సభ

– హాజరుకానున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర- దుగ్గిరాల : మండల పరిధిలోని తుమ్మపూడి గ్రామానికి చెందిన కామ్రేడ్ దివంగత కామినేని భాస్కరరావు సంస్మరణ సభ నేడు నిర్వహిస్తున్నట్లు సీపీఐ నాయకులు పేర్కొన్నారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్‌లు హాజరుకానున్నట్లు చెప్పారు. ఈ విషయంపై మంగళవారం ఉదయం తుమ్మపూడి గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, నియోజకవర్గం సీపీఐ నాయకులు జాలాది జాన్ బాబు, గ్రామ సీపీఐ కార్యదర్శి షేక్ కరిముల్లా, కామినేని శ్రీనివాసరావు, కామినేని స్టాలిన్ పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొన్న టాటా ఏస్.. ఇద్దరి మృతి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండల కేంద్రమైన ఫిరంగి పురంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్ ప్రమాదంలో టాటా ఏస్ మినీ లారీ బైక్‌ను ఢీకొట్టిన సంఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం ఫిరంగిపురం జెండా చెట్టు 5వార్డుకు చెందిన షేక్. మాబు సుభానీ(34), సుభానీ బావ మరిది మాబు సుభానీ(35) గుంటూరులో పని ముగించుకొని తిరిగి స్వగ్రామానికి బైక్‌పై వస్తున్నారు. ఐదు నిమిషాల్లో ఇంటికి చేరే క్రమంలో ఫిరంగిపురం తాజ్ హోటల్ దగ్గరకు వచ్చే సరికి నర్సరావుపేట వైపు నుంచి వేగంగా వస్తున్న మినీ లారీ బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సైకిల్‌షాపు మెకానిక్ మాబు సుభానీ అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలతో పడి ఉన్న సుభానీ బావ మరిది టాఫీ మేస్త్రి మాబు సుభానీని 108 ద్వారా గుంటూరు వైద్యం కోసం తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మృతుడు సైకిల్‌షాపు మాబు సుభానీకి భార్య మహిమున్నీసా, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. అదేవిధంగా టాఫీ పని మేస్త్రి మాబు సుభానీకి భార్య సైదాబీ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన యస్.ఐ లక్ష్మీనారాయణరెడ్డి కేసు నమోదు చేసి మృత దేహాలను గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి శవపంచనామా నిర్వహించారు.

మంగళగిరి శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర- మంగళగిరి : 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళ వారం మంగళగిరి శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీకే జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఏ.రత్నబాబు పాల్గొని ప్రసంగించారు. గ్రంథాలయం ఉపయోగా లను విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలపై అవగాహన కల్పించి పుస్తక పఠనం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ డాక్టర్ ఎన్.ఆనందరావు, గోవర్ధన్ రావు, సీకే జూనియర్ కళాశాల విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

శాఖా గ్రంథాలయంలో రెండో రోజు పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి శాఖ గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం రెండవ రోజు పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం వివిధ పాఠశాల నుంచి విచ్చేసిన విద్యార్థులకు జూనియర్స్, సీనియర్స్ విభాగంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు నిర్వహించడానికి ముఖ్యఅతిథులుగా ఉపాధ్యాయులు చల్లా రమేష్ బాబు, శ్రీవాణి, రాధిక విచ్చేసి ఈ చిత్రలేఖన పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారని గ్రంథాల అధికారి షేక్ నాగూర్ భాషా తెలిపారు.

పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-ఎదనందిపాడు : 55వ జాతీయ గ్రంథాలయ వారో త్సవాల సందర్భంగా పెద నందిపాడు శాఖ గ్రం థాలయంలో మంగళ వారం పుస్తక ప్రదర్శనను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు మాట్లాడుతూ గ్రంథాలయ పుస్తక పఠనం వలన మానసిక ఉల్లాసం, ప్రాపంచిక జ్ఞానం కలుగుతుందని, ప్రతిఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని కోరారు. నేటి యువత సెల్ ఫోన్లు, టీవీలు, ఇంటర్నెట్, కంప్యూటర్ల మోజులో పడి పుస్తక పఠనం పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారని, ఎంత సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన పుస్తకాలు మంచి నేస్తాలుగా ఉపయోగపడతాయన్నారు. ఖాళీ సమయాలలో పుస్తకాలు చదవడం వల్ల మానసిక వికాసంతో పాటు విజ్ఞానం కలుగుతుందని తెలి పారు. గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ నిర్వహకురాలు పగడాల సుభాషిని సూచించారు. ఈ కార్యక్ర మంలో విశ్రాంత ఉపాధ్యాయులు గారపాటి రమేష్, గుగ్గిలం సాయిబాబు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఆకర్షించిన పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-గుంటూరు : 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక బృందావన్ గార్డెన్స్ మహిళా బాలల శాఖ గ్రంథా లయంలో మంగళవారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వమించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎం.మృత్యుంజయరావు పుస్తక ప్రదర్శనను ప్రారం భించారు. ఈ సందర్భంగా కృష్ణనగర్ ప్రైమరీ పాఠశాల విద్యార్థులు సుమారు 30 మంది ఈ కార్యక్రమంలో పాల్గొనగా వారికి బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీవీ గురవరెడ్డి, సీహెచ్ నాగేశ్వరరావు, గ్రంథాలయా ధికారి సీహెచ్ శ్రీనివాస్ రావు, పి.కోటేశ్వరి, పి.సుధాకర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ ఆదాయం పెంపునకు చర్యలు

- సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి
- రూ.7కోట్లతో ఎయిమ్స్‌కు మంచినీరు
- జడ్పీ సమావేశంలో మంత్రులు

విశాలాంధ్ర-గుంటూరు : ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రజా పరిషత్ ఆస్తులను పారదర్శకంగా లీజులకు ఇచ్చి జిల్లా ప్రజా పరిషత్ ఆదాయం పెంపొందించేందుకు ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని జడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా తెలిపారు. గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ హెనీ కత్తెర క్రిస్టినా అధ్యక్షతన మంగళవారం జరిగింది. సమావేశంలో రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని, శాసనమండలి ప్రభుత్వ విప్‌లు జంగా కృష్ణ మూర్తి, డొక్కా మాణిక్యవరప్రసాద్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, శాసనమండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి, కేఎస్ లక్ష్మణ రావు పాల్గొన్నారు. సమావేశంలో తొలుత గుంటూరు జిల్లాకు చెందిన సినీనటుడు సూపర్ స్టార్ కృష్ణ మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. జడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా ప్రారంభ ఉపన్యాసం చేస్తూ ఉమ్మడి జిల్లాలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఆస్తులను పరిరక్షించడంతో పాటు అనధికారికంగా పరాధీనంలో ఉన్న ఆస్తులను స్వాధీనం చేసుకోవడం జరుగుతం దన్నారు. జిల్లా పరిషత్ అతిథి గృహాలను మరమ్మతులు చేసి కొన్ని ఇప్పటికే లీజులకు ఇవ్వడం జరిగిందని, మరికొన్ని మరమ్మతులు చేసి లీజులకు ఇవ్వడానికి సిద్ధం చేస్తున్నామన్నారు. రేవులు, బల్లకట్టులు, వ్యవసాయ భూములు, క్వారీలు, చేపల చెరువులు బహిరంగ వేలం ద్వారా లీజులకు ఇస్తున్నామన్నారు. జగనన్న విద్యా జ్యోతి క్రింద ఉమ్మడి గుంటూరు జిల్లాలో పదవ తరగతి చదువుచున్న 36 వేల మంది విద్యార్థులకు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇసుక సీనరేజీ బకాయిలకు సంబంధించి రూ.12.8 కోట్లు ఇచ్చారని, మరో రూ.15 కోట్లు పెండింగ్‌లో ఉందని, వీటిని త్వరగా మంజూరు చేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి చర్యలు తీసుకుంటా మన్నారు. ప్రస్తుతం శిధిలావస్థలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ భవనంను రూ.11 కోట్ల అంచనాతో నూతన భవనం నిర్మించేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు, మంచి నీరు, రహదారులు, విద్య, వైద్య సౌకర్యాలు మెరుగుపరచేందుకు జిల్లా పరిషత్ నుంచి రూ.9 కోట్లను 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు ఉపయోగపడే అన్ని సంక్షేమ అభి .వృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తు న్నారని, జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోని క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖలో అనేక విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. మంగళగిరి లోని ఎయిమ్స్‌కు శాశ్వత ప్రాతిపదికన మంచి నీరు అందించేందుకు దాదాపు రూ.7.8 కోట్లతో పనులు జరుగుత న్నాయని, అప్పటి వరకు ఎంటీఎంసీ నుంచి విజయవాడ నగరపాలక సంస్థ నుంచి నీటిని సరఫరా చేయడం జరుగుతుం దన్నారు. ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ సీఆర్‌డీఏ పరిధిలో సేకరించిన భూములలో నిర్మాణాలు ప్రారంభం కాని పొలాలకు ఏక్ సాల్ పట్టాను అక్కడ నివసిస్తున్న భూమి లేని రైతులకు కేటాయించి, కూరగాయలు పంటలు సాగు చేయించి వారికి జీవనోపాధి కల్పించే అవకాశాలను పరిశీలించాలని కోరారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మీ, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్‌పర్సన్ దేవళ్ళ రేవతి, ఉమ్మడి గుంటూరు జిల్లాలోని జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ-పార్లమెంట్ మార్చ్‌ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర- మాచర్ల: ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 25న తలపెట్టిన చలో ఢిల్లీ-పార్లమెంట్ మార్చ్ ను విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని కోరారు. స్థానిక సిపిఐ కొమెరా వీరాస్వామి భవనంలో నియోజకవర్గ నాయకులతో ఆయన సమీక్ష నిర్వహించారు. షేక్ సుభాని మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో అధికారం చేపట్టిన ప్రధాని నరేంద్ర మోడీ సంస్కరణల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాడన్నారు. మోడీ పాలనలో ప్రజా సంక్షేమం కరువైందన్నారు. కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టడమే లక్ష్యంగా మోడీ పాలన సాగుతుందన్నారు. నూతన జాతీయ విద్యా విధానంతో లక్షలాదిమంది గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో పేద మధ్యతరగతి కుటుంబాలకు విద్య భారం కాబోతుందన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాసర్ మాట్లాడుతూ చరిత్రను వక్రీకరించేలా గాడ్సేను గొప్ప దేశభక్తుడని పుస్తకాలలో లిఖించటం దుర్మార్గం అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేలా ప్రైవేటీకరణకు పాల్పడటం సహించరాన్ని అన్నారు. 32 మంది విద్యార్థులు ప్రాణత్యాగంతో సాధించుకున్న విశాఖ ఉక్కును అనిల్ ఆదాని వంటి బడా బాబులకు అప్పజెప్పటం మోడీ మూర?త్వానికి నిదర్శనం అన్నారు. కేంద్ర రాష్ట్ర పాలకులకు కనువిప్పు కలిగేలా తలపెట్టిన చలో ఢిల్లీ-పార్లమెంట్ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం చలో ఢిల్లీ గోడ ప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ టౌన్ సెక్రటరీ మిద్దెపోగు బాబురావు, తుమ్మ సంజీవ్, నర్రా రంగస్వామి, వేమిరెడ్డి లచ్చిరెడ్డి, రాము, నాగార్జున, శ్రీనివాసరావు, కుమార్, లింగారావు, అంకారావు, వలి, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలుగు చిత్రసీమలో ఆవిష్కరణలకు నాంది పలికిన దార్శనికుడు హీరో 'కృష్ణ'

విశాలాంధ్ర-గుంటూరు : ప్రముఖ తెలుగు నటుడు సూపర్ స్టార్ కృష్ణ మరణం ఎంతో బాధ కలిగించిందని గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. అర్బన్ పార్టీ కార్యాలయంలో కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు చిత్రసీమలో ఎన్నో ఆవిష్కరణలకు నాంది పలికిన దార్శనికుడు కృష్ణ అని కొనియాడారు. ఆయన మృతి భారతీయ చిత్ర పరిశ్రమకు తీరని లోటని, తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన ఆకస్మిక మరణం తెలుగు సినిమా ప్రేక్షకులను ఎంతో బాధించిందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కృష్ణ ఓ లెజెండ్ అన్నారు. సినిమా పరిశ్రమలలో ఓ దిగ్గజమని, 44 ఏళ్లు 350 సినిమాల్లో నటించడం చాలా గొప్ప విషయం అన్నారు. నటుడిగా మాత్రమే కాదు సినిమా స్టూడియో నిర్మించి నిర్మాతగా, దర్శకుడిగా విశేషమైన సేవలు అందించారని గుర్తుచేశారు. అల్లూరి సీతారామరాజు లాంటి గొప్ప సినిమా కృష్ణ తప్ప మరో హీరో తీయలేరన్నారు. ఈ కార్యక్రమంలో శివరాం, చౌదరి శ్రీను, ఎద్దుల రమేష్, సుబ్బారావు, మైనార్టీ నాయకులు సిరాజ్, మిరవాలి, సీఫ్, బాబు, నసిర్, కొండేపూ శేఖర్, మధు, మాల్యాద్రి, దేవా, బత్తుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి

– ఎస్ఎఫ్, వైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాసర్ జీ, సుభాని

విశాలాంధ్ర- పిడుగురాళ్ళ : ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన తలపెట్టిన పార్లమెంట్ మార్చ్‌ను జయప్రదం చేయాలనీ కోరుతూ మంగళవారం పిడుగురాళ్ల పట్టణంలో ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల నాసర్ జీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యా విధానం వల్ల లక్షల సంఖ్యలో గ్రామీణ విద్యార్థులకు విద్యా దూరం అవుతుందని, ఈ విద్యా విధానం పేరుతో విద్యా వ్యవస్థను కార్పొరేట్ వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా చరిత్రను వక్రీకరించే విధంగా గాడ్సే గొప్ప దేశ భక్తుడిగా పుస్తకాలలో ముద్రించడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో పోరాడి, 32 మంది విద్యార్థుల ప్రాణ త్యాగంతో సాధించుకున్న విశాఖ ఉక్కును కార్పొరేట్, ప్రైవేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని, దానిని ప్రభుత్వ రంగ సంస్థ గానే కొనసాగించేంత వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. పార్లమెంట్ మార్చ్ కార్యక్రమంలో విద్యార్థి లోకం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుభాని మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులను మోసం చేశారని వాపోయారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమల్లోకి తీసుకొనిరావాలని, తద్వారా దేశంలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదాను ప్రకటించకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ బిలాల్, కో-కన్వీనర్ మీరాజ్, నియోజకవర్గ నాయకులు మతీన్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మధు, సాయి, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ స్టార్ కృష్ణ మృతి కళారంగానికి తీరని లోటు

విశాలాంధ్ర-గుంటూరు: సూపర్ స్టార్ కృష్ణ హఠాత్మరణం కళారంగానికి తీరనిలోటని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. స్థానిక 45వ డివిజన్లో టీడీపీ నాయకులు బెజవాడ శివరామ కృష్ణా రెడ్డి అధ్వర్యంలో జరిగిన కృష్ణ సంస్మరణ సభలో కోవెలమూడి రవీంద్ర హాజరై కార్యకర్తలు, సూపర్ స్టార్ కృష్ణ అభిమానుల నడుమ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. చలనచిత్ర పరిశ్రమకు ఈస్ట్‌మన్, కలర్, స్కోప్, 70 ఎంఎం వంటి టెక్నాలజీని పరిచయం చేసిన నటశేఖరుడని, నాలుగు దశాబ్దాలపాటు సాగిన సినిమా కెరీర్ నేటి తరం నటీనటులకు ఆయన స్ఫూర్తి దాయకమని, తెలుగుతెరకు సాహసాన్ని పరిచయం చేసిన ధైర్యశాలి దివికేగడం చాలా విచారకరమైన విషయం అని విచారం వ్యక్త్యం చేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు కొమ్మినేని కోటేశ్వరరావు, ఈరంటి వరప్రసాద్, పొదిలి వాసు తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు ఓబీసీల గుండెల్లో గునపం : కేసన

విశాలాంధ్ర-గుంటూరు: 2019లో పార్లమెంటు చేసిన 103వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని సమర్థిస్తూ ఈ నెల 7వ తేదీన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనము 3-2 తేడాతో ఇచ్చిన తీర్పు ఓబీసీల గుండెలలో గునపాన్ని గుచ్చినట్టు అయిం దని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్‌లు అన్నారు. మంగళవారం గుంటూరు చుట్టుగుంట లోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యక్రమంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ జనాభాలో 5.4 శాతం మంది కున్న అగ్ర కులాల పేదలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించుట భావ్యమా అని ప్రశ్నించారు. పార్లమెంట్‌కు రాజ్యాంగాన్ని సవరించే అధికారం ఉన్నది. కానీ రాజ్యాంగ మౌలిక లక్ష్యాలు దెబ్బతినకూడదని 1973లో కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు 13 మంది జడ్జీల(7-6) రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును గుర్తు చేశారు. అలాగే 1992లో సుప్రీం కోర్టు 9మంది న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం (8-1) ఇంద్ర సహాని కేసులో ఆర్థిక వెనుకబాటుతనము మాత్రమే ప్రాతిపదికగా రిజర్వేషన్లు కల్పించరాదని, ఆర్థిక బలహీన వర్గాలకు ఆర్థిక సంక్షేమ సహకారము కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని సాంఘీక అణచివేత ప్రాతిపదికగా కల్పించుచున్న రిజర్వే షనులు ఆర్థిక అంశం ప్రాతిపదికగా సమాజిక న్యాయ సూత్రాలకు విరుద్ధం. అంతే కాకుండా రిజర్వేషన్లు 50శాతంకు మించరాదని పరిమితి విధించటనట్లు తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు ఇచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషనుల తీర్పు రాజ్యాంగ మౌలిక లక్ష్యాలను దెబ్బతీస్తుందని అన్నారు. ప్రధాని మోడీ, బీజేపీ ప్రభుత్వం 103వ రాజ్యాంగ సవరణ చేసి తెచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల రాజ్యాంగ రక్షణ ఉన్న ఎస్సీ, ఎస్టీ వర్గాలకు నష్టం లేకుండా, దశాబ్దాల పోరాటాల ఫలితంగా బీసీలు సాధించుకున్న జాతీయస్థాయిలో 27శాతం రిజర్వేషన్లు కుదించబడే విధంగా, బీసీలపై కుట్ర చేస్తూ, తెచ్చిన బిల్లు అని అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషనులను వ్యతిరేకిస్తూ, బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21వ తేదీన రాష్ట్రములో 26 జిల్లాలలో కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసనలు చేపడతామని ఈ కార్యక్రమంలో బీసీ కులాల సంఘ నాయకులు, బీసీ ప్రజానీకం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తన్నీరు ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులు కన్నా మాస్టర్, నిమ్మల శేషయ్య, నాగమల్లేశ్వరరావు, కోలా అశోక్, మల్లె ఈశ్వరరావు, ముప్పాన వెంకటేశ్వర్లు, పారెపల్లి మహేష్, జువ్వ శివరాం ప్రసాద్, ఉప్పుటూరి పెరయ్య, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన మంత్రి మేరుగ నాగార్జున

విశాలాంధ్ర- అమరావతి: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున మంగళ వారం అమరావతి అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠ శాలలోని పిల్లల నమోదు, హాజరు శాతం, పిల్లలు నిష్పత్తికి అనుగుణంగా ఉపాధ్యాయులు ఉన్నారా... అని ప్రిన్సిపాల్‌ను మంత్రి అడిగారు. జరుగుతున్న విద్యాబోధన పనితీరును, మెనూ ప్రకారం ఆహార పదార్థాల నాణ్యత గురించి స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజన తయారి వంటశాల కెళ్ళి తయారయిన ఆహార పదార్థాలను రుచిచూసి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు పొందేందుకు చదువుల పట్ల ఆసక్తి కనపర్చాలని విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నంబూరి శంకరరావు, మండల పరిషత్ అధ్యక్షులు మేకల హనుమంతురావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి పి.మాధురి, మండల విద్యాశాఖాధికారి మేడా శ్రీనివాసరావు, అమరావతి పంచాయితీ ఉపసర్పంచ్ నిమ్మా విద్యాసాగర్ బాబు ఉన్నారు.

సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలి

విశాలాంధ్ర-తెనాలి : సేవా దృక్పధాన్ని ప్రతి ఒక్కరూ కలిగి ఉం డాలని మాజీ మంత్రి డాక్టర్ కామి నేని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పావు లూరి ట్రస్టు 15వ వార్షికోత్స వాన్ని వివేక విద్యా సంస్థల సహకా రంతో బుర్రిపాలెం రోడ్డులోని శ్రీ వివేకానంద సెంట్రల్ స్కూల్ ఆడిటోరి యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పావులూరి సరోజినిదేవి, బాపయ్య చౌదరి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే సినీ హీరో ఘట్టమనేని కృష్ణ మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల చదువు ఇంటికి వెలుగని చెప్పారు. తల్లిదండ్రులు మాటవింటూ వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచిం చారు. అనంతరం డాక్టర్ శ్రీనివాస్‌కు ఆదర్శ దంపతుల పురస్కారాన్ని ప్రధా నం చేశారు. అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు పావులూరి భానుమూర్తి, పలువురు వైద్యులు, పట్టణ వాసులు పాల్గొన్నారు.

షుగర్ వ్యాధిగ్రస్తులకు 'ప్రత్యేక ధ్యాన యోగ థెరపీ'

విశాలాంధ్ర-గుంటూరు : బ్లడ్ ప్రెషర్, ఆందోళన, దిగులు, మానసిక ఒత్తిళ్లతో కూడిన షుగర్ పేషెంట్లకు ఈ నెల 17వ తేదీ నుంచి పది రోజులు పాటు స్థానిక స్తంభాల గరువు శంకర్ రెడ్డి నేచర్ కేర్ బిల్డింగ్‌లో ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు ఉచిత ప్రత్యేక ధ్యాన యోగ థెరపీ తరగతులు నిర్వహిస్తున్నట్లు యోగా గురువు సహజానంద యోగీశ్వరులు ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 90009 99432, 98482 48844 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

KALLAM TEXTILES LIMITED
CIN-L18100AP1992PLC013860
NH-5, Chowdavaram, GUNTUR - 522 019.
Ph: 0863 - 2344010, 16 Fax: 0863-2344000,
E-mail Ids: corp@ksml.in & accsp@ksml.in
GSTIN: 37AAACK9363M1ZY

EXTRACT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED 30th SEPTEMBER, 2022

PARTICULARS	Quarter Ended			Half Year		Year Ended
	30.09.2022 (Unaudited)	30.06.2022 (Unaudited)	30.09.2021 (Unaudited)	30.09.2022 (Unaudited)	30.09.2021 (Unaudited)	31.03.2022 (Audited)
Total income from operations (net)	10229.99	11459.73	11229.11	21689.71	20119.87	45089.82
Net Profit/(Loss) for the period after tax	(1034.75)	329.77	152.16	(704.98)	464.80	1181.00
Total Comprehensive income/(Loss) for the period (includes profit after tax and other comprehensive income after tax)	(1022.41)	342.11	164.50	(680.31)	489.47	1274.89
Equity Share Capital	1056.21					856.38
Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year)						8976.58
Earnings Per Share (EPS) (of 2/- each)						
a) Basic & Diluted EPS before extraordinary items	(2.02)	0.77	0.36	(1.50)	1.09	2.76
b) Basic & Diluted EPS after extraordinary items	(2.02)	0.77	0.36	(1.50)	1.09	2.76

Note: The above mentioned results are an extract of the detailed format of unaudited Financial Results for the Quarter and Half Year ended 30th September, 2022 filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format unaudited Financial Results for Quarter and Half year ended 30th September, 2022 are available on the Stock Exchange Website (**www.bseindia.com**) and the Company's Website (**www.ksml.in**)

Place : Chowdavaram
Date : 14-11-2022

For Kallam Textiles Limited
Sd/- P. Venkateswara Reddy
(Managing Director)
DIN : 00018677

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన **1) తాడికొండ మల్లేశ్వరి భర్త కోటేశ్వరరావు 2) కాకాని నాగరత్నం, 3) కాకాని వెంకటేశ్వర్లు** గార్లకు సంబంధిదంచిన భూమి అనగా గుంటూరు డి.& సబ్.డి॥ గుంటూరు టౌన్‌లోని రామచంద్రపురం అగ్రహారం 1053 పట్టాదాఖలా, సైమాయిషి నెం : 79రు. య 22-50 సెంట్లు మింజుమలె డి.నెం 27రు దాఖలా సమస్త హక్కులు గల య.2-23సెంట్లు భూమి **తూర్పు** : మూ నారాయణరావు భూమి హద్దు **దక్షిణం** : శూన్యం **పడమర** : తోట వెంకటేశ్వర్లు గారి భూమి హద్దు 840 లింకులు **ఉత్తరం** : భువనగిరి శివమ్మ గారి భూమి హద్దు 540 లింకులు

ఈ హద్దుల మధ్య య 2-23సెంట్లు అమ్మచున్నందున ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, ఆక్షేపణలు, క్లయిములు వగైరాలు ఉన్నయెడల ప్రకటన తేది నుండి 7 రోజులులోగా నాకు వ్రాతపూర్వకమైన ఆధారాలతో తెలియజేయగలరు. లేనిచో ఎటువంటి ఆక్షేపణలు లేని, నిష్కేచిత ఆస్తిగా భావించి నా క్లయింటు అమ్ముకొనగలరు. తదుపరి ఎట్టి క్లయిములు చెల్లనేరవు. నా క్లయింట్లు హక్కులను బద్ధపరచజాలవు

పి. పరశురామిరెడ్డి, అడ్వకేట్,
6/13 బ్రాడీపేట, గుంటూరు
సెల్ : 9966390009

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన ఫ్లాట్ నెం:111, **Vertex** పారడైజ్ అపార్ట్‌మెంట్, బృందావనం కాలనీ, నిజాంపేట, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ కాపురస్తులు అయిన **నెల్లూరి వెంకటేశ్వర్లు, తండ్రి నాగమ్మ** గారి చేసిన మేరకు యావన్మందికి తెలియ జేయునది ఏమనగా,

నా క్లయింటు **ది:28-04-2016న** విక్రయ **దస్తావేజు నెం: 2260/2016రు** గా ఎస్.ఆర్.ఓ వినుకొండ ద్వారా డి.నెం: 188 కనుమర్లపూడి గ్రామము, శావల్యాపురం మండలం, గుంటూరు జిల్లాలో గల 532.4 చదరపు గజముల స్థలము సంక్రమించి ఉన్నది .సదరు ఆస్తికి సంబంధించిన ఒరిజనల్ లింకు **దస్తావేజు నెం: 1713/1982 ది: 04-06-1982న** ఎస్.ఆర్.ఓ వినుకొండలో రిజిస్టర్ కాబడిన దస్తావేజును మరియు మరికొన్ని డాక్యుమెంట్లను తీసుకొని **ది:12-11-2022న** జిరాక్స్ నిమిత్తం నా క్లయింటు సురేష్ మహల్ రోడ్, కొత్తపేటకు ఆటోలో వెళ్ళుచుండగా పోయినవి అని గ్రహించి ఆ చుట్టుప్రక్కలా ఎంత వెతికినా దొరకలేదు. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ నందు అందజేయగలరు. అట్లు గాక సదరు దస్తావేజును ఉపయోగించి ఏ విధమైన అన్యాక్రాంతము జరిపిన నా క్లయింటు తీసుకొని చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు అగుదురు. అట్టి అన్యాక్రాంతములు నా క్లయింటును బంధింపజాలవు.

గోవిందు సుధామాధురి, అడ్వకేట్,
ఫ్లాట్ నెం:201, హనుమాన్ హైట్స్, అమరావతి రోడ్,
గుంటూరు. సెల్: 9440260307

BEFORE THE DY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NALGONDA DISPUTE NO. 88 OF 2022

Between
M/s. Margadarsi Chit Fund (P) Ltd, Miryalaguda branch Rep.by its Banch Manager **Mr.Msanjeev Kumar** - **Disputant.**

AND

Mr.Brijesh Turimella & Other - Opponents.

To,
Opp.No.1. Mr.Brijesh Turimella S/o. Syambabu Age: 36 years, Occ: Prop: M/S.BTOI Technologies, Chaitanya Enclave, Manikonda, Hyderabad. R/o D.No.7-6-846/244.4th Lane. Aditva Nagar, Reddy palem road, Guntur town and district.
Opp.No.3. Mr. Rayapudi Dilip Kumar S/o. Deva Sahayam, Age:33 years, Occ: Prop: Dilip Constructions, Old Mangalagiri, Mangalagiri town, r/o H.No.11-107/01, Beside AELC Church, Old Mangalagiri, Mangalagiri town of Guntur District.

Whereas the above named disputant filed the above dispute for **Rs.8,23,640-00** against all the opponents for non payment of subscriptions U/s.Chit Funds Act, 1982. You are hereby required to appear before the Deputy Registrar/Arbitrator, Nalgonda in person or through a pleader **on 12-12-2022 at 11.00 A.M.** at District Registrar Office, Muncipal Complex, Nalgonda as to show-cause why this application should not be complied with. Also take notice that in default of your appearance on the above mentioned date and time the case will be disposed off on its merits as exparte.

By order of the Dy. Registrar of Chits/Arbitrator
DY.REGISTRAR OF CHITSTARBITRATOR
NALGONDA DISTRICT REGISTRAR
OFFICE, MUNCIPAL COMPLEX,
NALGONDA.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

విశాలాంధ్ర-నూజెండ్ల : నాడు-నేడు పనులను సకాలంలో పూర్తి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ జిలాని బాషా అన్నారు. మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, బీసీ కాలనీలో గల మండల ప్రజా పరిషత్ పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణా లను పాటిస్తూ నిర్మాణాలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీ పాఠశాల ప్రత్యేక అధికారి ఉష, ఎంపీపీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రశాంతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గౌతమ్ పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో ఏరులై పారుతున్న మద్యం

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : వైసీపీ పాలనలో వినుకొండ నియోజకవర్గంలో బెల్ట్ షాపులతో మద్యం ఏరులై పారుతుందని మాజీ శాసన సభ్యులు, తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు దుయ్యబట్టారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా మంగళవారం వినుకొండ నియోజకవర్గం మండల పరిధిలోని జాలపాలెం గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాము కాటుకు మహిళ మృతి

విశాలాంధ్ర- శావల్యా పురం : పొలం పనులకు వెళ్లిన మహిళకు ప్రమాదవ శాత్తు పాము కరవడంతో మృతి చెందిన సంఘటన మండలంలోని వేల్పూరు గ్రామంలో మంగళవారం చోటుచేసుకొంది. వేల్పూరు ఎస్సీ కాలనీకి చెందిన ఇస్తాల భూషణం, మరియమ్మ (41) దంపతులు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. మంగళవారం వరి చేనులో కలుపు తీసేందుకు పొలానికి వెళ్లిన మరియమ్మకు పొలంలో విషసర్పం కాటు వేయడంతో అక్కడే కుప్పకూలిపోయింది. స్థానికులు 108 వాహనంలో వినుకొండ ప్రభుత్వా సుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యం లో మరియమ్మ మృతి చెందింది. పెద్ద కుమారుడు ఇస్తాల సుదాకర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ప్రభుత్వా సుపత్రి లో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు రైటర్ కిరణ్ తెలిపారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు.

రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించిన జేసీ రాజకుమారి

విశాలాంధ్ర-పొన్నూరు : మండల పరిధిలోని పచ్చల తాడిపర్రు గ్రామ రైతు భరోసా కేంద్రం, దొప్పలపూడి అడ్డరోడ్డులోని కుమార్ రైస్ మిల్, ప్రైవేట్ కాటాను జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి మంగళవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా డిసెంబరు నెలలో చేయబోయే ధాన్యం కొనుగోలు కేంద్రాల గురించి స్థానిక అధికారులకు సూచనలు జారీచేశారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలు రూ.2060ల కంటే తక్కువ కొనుగోలు చేయరాదని, అలాచేస్తే బ్రోకర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, మిల్లర్లు ధాన్యం సేకరణలో పూర్తి సహాయ సహకారాలు అందించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్ నాథ్, మండల వ్యవసాయ అధికారి వెంకట్రమయ్య, వీఆర్వోలు, వీఏఏలు, వలంటీర్లు పాల్గొన్నారు.

సూపర్ స్టార్ కృష్ణకు అభిమాన సంఘాల నివాళి

విశాలాంధ్ర - నకరికల్లు : మండల కేంద్రమైన నకరికల్లులో సూపర్ స్టార్ కృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించినట్లు సంఘం సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా కొమ్మలపాటి కరిముల్లా మాట్లాడుతూ సూపర్ స్టార్ కృష్ణ మరణం తమను ఎంతగానో బాధించిందన్నారు. ఆయన మృతి సినీరంగానికి తీరని లోటన్నరు. ఆయన అనేక చిత్రాలలో నటించి ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోయారన్నారు.

చుక్కల భూముల సమస్యలను పరిష్కరించాలి

కలెక్టర్ శివశంకర్

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్: పల్నాడు జిల్లాలో చుక్కల భూముల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రెవిన్యూ డివిజనల్, అధికారులు మండల రెవెన్యూ అధికారులు ,మున్సిపల్ కమిషనర్లతో వివిధ అంశములపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూములు రీ సర్వే జరుగుతున్న మండలాలలో భూముల రీ-సర్వే ప్రక్రియ పూర్తిచేసి ఫైనల్ ఆర్ఓఆర్లు విడుదల చేయాలన్నారు. ఈ కేవైసీ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. హౌసింగ్ శాఖకు సంబంధించి నిర్మితమవుతున్న గృహాలలో లబ్ధిదారు మరణించినట్లయితే వారి కుటుంబ సభ్యులకు అందించే విధంగా ఆన్లైన్లో మార్పులు చేశారని కాబట్టి వారసత్వంగా వారి కుటుంబ సభ్యులకి అందేలా చర్యలు చేపట్టాలన్నారు.18 వ తారీఖున చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో గుంటూరు నుంచి వచ్చే మార్గం లోని మండలాలలో పోలింగ్ స్టేషన్లను సిద్ధంగా ఉంచాలని ఆయన సూచించారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించేలా ప్రత్యేక డ్రైవలను రెండు మూడు రోజులలో ఏర్పాటు చేయాలి అన్నారు. రి-సర్వే అయిన ప్రాంతాలలో సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్, డిప్యూటీ కలెక్టర్ వసంత కుమార్, సర్వాన్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి నాగ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తప్పుల తడికగా భూసర్వే

విశాలాంధ్ర-చిలకలూరిపేట : శాశ్విత భూమి హక్కు-భూ రక్షణ పథకం తప్పుల తడికగా మారిందని నల్లమడ రైతు సంఘం కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహనరావు చెప్పారు. ఈ పథకాన్ని పద్ధతి ప్రకారం అన్ని నిబంధనలను అనుసరించి భూమి హక్కుని, భూ రక్షణ పథకాన్ని అమలుపరచడం చాలా మంచిదని తెలిపారు. కానీ ఆచరణలో అలా జరగటం లేదని అనుభవం తెలియజేస్తున్నందన్నారు. సమగ్ర భూమి సర్వే విధానం 15 దశల్లో పూర్తి చేయవలసి ఉండగా అనేక గ్రామాలలో భూకమతాల పరిశీలన గాని రికార్డులు పరిశీలన గాని ల్యాండ్ పార్సిల్లో పొందుపరిచిన భూయజమాని పేరు గాని, వారికి ఉన్నటువంటి విస్తీర్ణం గాని సరిగా నమోదు జరగటం లేదని, రైతుకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా వారి వద్ద నుంచి ఫోటోలు ఆధార్ నెంబర్లు బ్యాంకు పాస్ బుక్ నెంబర్లు సేకరించి 15 దశలను పూర్తి చేస్తున్నారని ఆరోపించారు. ఫైనల్ నోటిఫికేషన్ వచ్చిన తర్వాత రైతులు చేయగలిగినటువంటిది ఏమీ ఉండదని, కోర్టుల చుట్టూ తిరిగి భూమిని రైతులు రికార్డులకు ఎక్కించటానికి కొన్ని దశాబ్దాలు పట్టవచ్చున్నారు. తహశీల్దార్ ఆఫీస్కి వెళ్లి తమ భూమి రికార్డులను చూపించమని అడగాలని, రికార్డులను పరిశీలించాలని, రైతులు మేలుకొని తమ భూమిని కాపాడుకోవాలని కోరారు.

పీహెచ్‌సీ నిర్మాణానికి భూమి పరిశీలన

విశాలాంధ్ర- రెంటచింతల: రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధా న్యతనిస్తుందని అందులో భాగంగా మారుమూల గ్రామాలలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఆరోగ్య కేంద్రాలలో భాగంగా మండలంలోని గోలి గ్రామంలో పీహెచ్సీ నిర్మాణం చేపడుతున్నట్లు తహసీల్దార్ కట్టేకోట పుల్లారావు, పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి మంగళవారం తెలిపారు. జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, గురజాల ఆర్డీవో అద్దయ్య ఆదేశాల మేరకు గ్రామంలోని సచివాలయం సమీపంలో నున్న సర్వే నెంబర్ 261-8-132లో 1.50 ఎకరాల భూమిని పరిశీలించారు. గోలి గ్రామంలో పీహెచ్సీ నిర్మాణం చేపట్టడం వలన జెట్టిపాలెం, పశర్లపాడు, మల్లవరం, సత్రశాలలో నున్న వేలాది మంది ప్రజలకు అందుబాటులో వైద్యసహాయం ఉండటం వలన ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మున్నా చంద్రం, ఆర్ఐ దాసరి కాంతారావు, విఆర్వో పాశం నాసర్ రెడ్డి , సర్వేయర్లు కళ్యాణ్, అర్జున్, నరేష్, పురంశెట్టి సత్యనారాయణ తదితరులున్నారు.

గ్రామాల అభివృద్ధే వైసీపీ ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర- శావల్యాపురం : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని గుంటుపాలెం సచివాలయం పరిధిలోని గుంటుపాలెం, బాస్కర్ నగర్ గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వ మూడేళ్ల పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అమలు తీరును ఎమ్మెల్యే ప్రజలతో మమేకమై తెలుసుకున్నారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులు, విద్యార్థులు, యువతను పలకరిస్తూ వారి అభిప్రాయాలు తెలుసుకుంటూ, ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కార్యక్రమాన్ని సాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల హామీలో ఇచ్చిన నవరత్నాల వాగ్దానాలను ఇప్పటికే 90 శాతం అమలు చేస్తున్నారన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి నవరత్నాల వల్ల ఆర్థిక చేయూత అందిస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పచ్చవ శ్రీనివాసరావు, ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, మండల పార్టీ కన్వీనర్ బీమని అంకారావు, బొడ్డు పెద్ద యలమంద, గంజనబోయిన కోటేశ్వరరావు, మంగమూరి వీరాంజనేయులు, చిన్నం శ్రీను, చిన్నం గోపి, పచ్చవ బుల్లోడు, గోపి తాసిల్దార్ షేక్ జాన్ సైదులు, ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలను విడనాడాలి

విశాలాంధ్ర- శావల్యాపురం : నేటి కాలములో పిల్లలు, యువత, పెద్దలు మాధకద్రవ్యాలకు అలవాటు ఆరోగ్యం పాడు చేసుకుంటున్నారని గ్రంథాలయాల అధికారి గంగవరపు అర్జున్ అన్నారు. 55 గ్రంథాలయ వారోత్సవాలలో బాగంగా మంగళవారం స్థానిక గ్రంథాల యంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత మాధక ద్రవ్యాలను విడనాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. విద్యార్థులు ప్రతి రోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలను జ్ఞానాన్ని పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస సింగ్, శ్రీరాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాటుసారా రూపుమాపేందుకు చర్యలు

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్ : పల్నాడు జిల్లాలో నాటు సారా తయారీ కార్యకలాపాలకు స్వస్తి పలికేందుకు ప్రజల్లో చైతన్యం కలిగించి నూతన ఉపాధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. గతంలో 'నవోదయం' కార్యక్రమం ద్వారా ఉపాధి కోసం ధరఖాస్తు చేసుకున్న వారికి డీఆర్‌డీఏ, బ్యాంకులు, స్త్రీ శక్తి నిధి ద్వారా లింకేజిల సహకారంతో సూక్ష్మ తరహా రుణ సౌకర్యం కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ ఆవరణలో సుమారు రూ.20 లక్షల విలువ చేసే పలు రకాల సూక్ష్మ తరహా వ్యాపారాలను పెద్దఎత్తున మహిళలు, లబ్ధిదారులు ఏర్పాటు చేశారు. వీరిలో నాటుసారా తయరు చేసిన 110 మంది లబ్ధిదారులు, 4 ఆటోలు, సోడా బండి తదితర వ్యాపారాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆయా మండలాల వారీగా స్థానిక శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేయించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 'నవోదయం' కార్యక్రమం ద్వారా ఉపాధి అవకాశాలు పొందిన లబ్ధిదారులు జీవన విధానంలో మార్పులు తెచ్చుకొని కుటుంబ జీవన క్రమాన్ని మెరుగు పరుచుకోవాలని పిలుపునిచ్చారు. బాంక్ లింకేజ్, స్త్రీ నిధి లింకేజ్, లబ్ధిదారుల పెట్టుబడితో పొందిన పలు ఆటోలు, చిరు వ్యాపారాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, డీఆర్‌డీఏ పీడీ బాలు నాయక్, జిల్లా ఎక్సైజ్ శాఖ అడిషనల్ ఎస్పీ, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ మృతి కళారంగానికి తీరని లోటు

- ఏపీ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ

విశాలాంధ్ర-అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి వ్యవస్థాపకులు గరికపాటి రాజారావు ఆధ్వర్యంలో ప్రజానాట్యమండలి ప్రదర్శించిన నాటకంలో చైర్మన్ పాత్ర ద్వారా తన నట జీవితాన్ని ప్రారంభించిన నటశేఖర్ సూపర్ స్టార్ ఘట్టమనేని శివరామకృష్ణమూర్తి (కృష్ణ) సినీ ప్రపంచంలో అగ్రస్థాయి నటుడుగా, నిర్మాతగా, దర్శకునిగా సుమారు 350 పైచీలుకు సినిమాలలో నటించి ప్రజల హృదయాలలో చోటు కల్పించుకున్న మహోన్న తమైన నటులు నట జీవితంలో సుదీర్ఘ ప్రయాణం చేసి సినీ ప్రపంచానికి మకుటం లేని మహారాజుగా సీతారామరాజుగా నిలిచిపోయిన నటులు కృష్ణ మృతి కళా రంగానికి తీరని లోటని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు.

పుస్తక పఠనం అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-దుర్గి : ప్రతిఒక్కరూ పుస్తక పఠ నం అలవర్చు కోవాలని దుర్గి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు యనుమల ఏడుకొండలు అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో వారోత్సవాల్లో భాగం గా మంగళ వారం పుస్తక ప్రదర్శన, మాదక ద్రవ్యాలపై అవగాహన, పుస్తక పఠనం ప్రాముఖ్యత అంశాలపై విద్యార్థులకు కార్యక్ర ిమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉన్న పలు రకాల పుస్తకాలు ప్రదర్శన ఏర్పాటు చేశారు. పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు పాల్గొని పుస్తక పఠనం గావించారు. పుస్తక పఠనం ప్రాముఖ్యత, మాదకద్రవ్యాల అనర్థాలు గురించి వివరించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత ను వెలికితీసేందుకు గ్రంథాలయ సంస్థ వారోత్స వాలను ప్రతి సంవత్సరం జరపబడుతుందని ఇన్‌చార్జ్ గ్రంథాలయ అధికారిణి మాచర్ల మేర్సీ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర - నకరికల్లు : మండల కేంద్రమైన నకరికల్లులోని శాఖా గ్రంథాలయంలో 55వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. గ్రంథాలయ అధికారి కేసరి రమణారెడ్డి విద్యార్థులకు, పాఠకులకు స్వాతంత్ర్య సమరయోధుల, జాతీయ నాయకుల పుస్తకాలను చూపించారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఖాళీ సమయాలలో గ్రంథాల యాలకు వచ్చి మంచి మంచి పుస్తకాలను చదువుకొని ఉద్యోగాలు పొందాలని తెలిపారు.

రాష్ట్రంలో మహిళలపై దాడులకు అంతే లేదు

- టీడీపీ ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల : వైసీపీ మూడున్నరేళ్ల పాలనలో రాష్ట్రంలో మహిళలపై దాడులకు అంతేలేదని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశంతో వైసీపీ ప్రభుత్వంలో మహిళలపై రోజురోజుకు పెరిగి పోతున్న దాడులు, ఆరాచకలను ప్రజలకు వివరించడానికి బాపట్ల పార్లమెంట్ తెలుగుమహిళ విభాగం ఆధ్వర్యంలో తలపెట్టిన మాటమంతి కార్యక్రమం పోస్టర్ల విడుదల మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ మహిళ అభ్యున్నతికి కృషి చేసిన ఏకైక పార్టీ టీడీపీ అన్నారు. నాడు పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్టీఆర్ మహిళలకు ఆస్థిలో సగ భాగం వాటా సంచలనాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. చంద్రబాబునాయుడు హయాంలో సున్నా వడ్డీ రుణాలు, స్వయం సహాయక బృందాలకు ఆర్థిక తోడ్పాటు, డ్వాక్రా సంఘాలు వంటి విప్లవాత్మక చర్యలు చేపట్టారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని రోజురోజుకు అత్యాచారాలు,దాడులు పెరిగిపోయా యన్నారు. బాధిత మహిళలకు న్యాయం జరిగే వరకు తెలుగు మహిళలు పోరాడి వారికి అండగా నిలవాలని నరేంద్ర వర్మ పిలుపునిచ్చారు. బాపట్ల పార్లమెంట్ తెలుగుమహిళ అధ్యక్షురాలు పృథ్వీలత మాట్లాడుతూ తెలుగు మహిళలు ప్రజల్లోకి వెళ్లి వైసీపీ ప్రభుత్వ అరాచకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వాస్తవాలను వివరిస్తామన్నారు. మద్యపాన నిషేధం హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నేడు మద్యమే ప్రధాన ఆదాయ వనరులుగా చేసుకొని మోసం చేశారని నాసిరకం మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తు మహిళల తాళిబొట్టులు తెంచుతున్న దుర్మార్గ పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్రం తిరిగి గాడిన పడాలి అంటే చంద్రబాబు నాయుడు పాలన తిరిగి రావాలని సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.

కర్లపాలెంలో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర - కర్లపాలెం : 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని కర్లపాలెం శాఖా గ్రంథాలయంలో మంగళవారం పుస్తక ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనలో గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను ప్రదర్శనకు ఉంచగా పాఠకులు అధిక సంఖ్యలో తిలకించారు. జడ్పీ హైస్కూల్ అసిస్టెంట్ నల్లూరి విజయసారథి, జడ్పీ హైస్కూల్ ఇంచార్జ్ ప్రదానోపాధ్యాయులు రాజేష్ కుమార్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి రమణమ్మ, విధ్యార్థులు ఉన్నారు.

బాపట్లలో ప్రత్యేకాధికారి పాలన పొడిగింపు

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల మున్సిపాలటీలో ప్రత్యేకాధికారి పాలన పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బాపట్ల మున్సిపాలటీ లో ఎన్నికలు జరగని నేపధ్యంలో 2023 మే నెల వరకు ప్రత్యేకాధికారి పరిపాలన కొనసాగుతుందని ఉత్తర్వులు విడుదల చేసింది. జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు ప్రత్యేకాధికారిగా కోనసాగుతున్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ చేయాలి

- ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : సాంకేతిక పరిజ్ఞానంతో వృత్తి నైపుణ్యంతో ఎస్సీ ఎస్టీ కేసులు విచారణ చేయాలని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో డీఎస్పీలతో ఎస్సీ ఎస్టీ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లాలో నేటి వరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసుల వివరాలు పురోగతి తెలుసుకున్నారు. కేసులలో దర్యాప్తు నిందితుల అరెస్ట్ ఛార్జిషీటు దాఖలు విషయాలలో తగిన సూచనలు సలహాలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఫిర్యాదులు అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని విచారం చేపట్టాలని కేసుల విచారణ సమయంలో బాధితులతో మర్యాదగా నడుచుకోవాలని తెలిపారు. పారదర్శకంగా నిష్పాక్షపతంగా వ్యవహరిస్తూ వృత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తి చేసి నిర్దేశిత కాల వ్యవధిలో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. సమర్థవంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. ఎస్సీ,ఎస్టీ కేసుల నమోదు దర్యాప్తులో అలసత్వం వహించిన పోలీస్ అధికా రులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఈ సమావేశంలో బాపట్ల, చీరాల డీఎస్పీలు ఏ.శ్రీనివాసరావు, శ్రీకాంత్, డి.సి.ఆర్.బి డి.ఎస్.పి జీ.లక్ష్మయ్య , డి.సి.ఆర్.బి సీఐ ఎన్.కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవా కార్యక్రమాలు అలవరచుకోవాలి

- ఎన్టీఆర్ కళాశాల అసోసియేట్ డీన్ జాన్‌వెస్లీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : విద్యార్థులు సేవా కార్యక్రమాలు అలవరచుకోవాలని డాక్టర్ ఎన్టి ఆర్ ఆహార విజ్ఞాన సాంకేతి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ బి.జాన్‌వెస్లీ కోరారు. బాపట్ల మండలం బేతపూడి గ్రామంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ సేవా శిబిరం జరిగింది. అసోసియేట్ డీన్ పాల్గొని మాట్లాడుతూ జాతీయ సేవా శిబిరాలు ద్వారా విధ్యార్థులకు గ్రామీణ వాతావరణం, పరిస్థితులు, జీవన విధానాలపై అవగాన ఉంటుందన్నారు. వారం రోజుల పాటు జరిగే సేవా శిబిరం ద్వారా భవిష్యత్తులో ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వై.కుమారి, కార్యదర్శి ముక్కాల మాణిక్యమ్మ, ఉపాధ్యాయులు జి.రవికాంత్, రాజేష్‌పాల్, పి.తిరుపతిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ విమలబేర తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలు అని గ్రంథాలయ అధికారి ఎన్.విజయ లక్ష్మి అన్నారు.55వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం నిజాంపట్నం గ్రంథాలయంలో విద్యార్థులచే పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని చెప్పారు.విద్యార్థులు ప్రతిరోజూ గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదవడాన్ని అలవాటుగా మార్చుకోవాలని సూచించారు.పుస్తకాలను చదవడం ద్వారా విషయ పరిజ్ఞానం, సమాజం పట్ల సమగ్ర అవగాహనను పెంపొందించుకోవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ మెంబర్స్ షేక్ తాజుద్దీన్ కొల్లిపర నరసింహారావు, కొల్లిపర శ్రీనివాసరావు, హై స్కూల్ పాఠశాల ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, విద్యార్థులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల సిబ్బంది,ఉపాధ్యాయిని వేధింపులపై విద్యార్థిని ఫిర్యాదు

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలోని కర్లపాలెం మండలం పేరలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదోవ తరగతి చదువుతున్న విద్యార్థినిపై పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయిని వేదింపులకు గురిచేశారంటూ మంగళవారం ఆ బాలిక పోలీసులకు పిర్యాదు చేసింది. సోమవారం పాఠశాలకు వెళ్లిన బాలిక వాష్‌రూంకు వెళ్లింది. పాఠశాల అటెండర్, క్లీనింగ్ చేసే మహిళ వచ్చి వాష్‌రూం ఫోటోలు తీయకముందే నువ్వు ఎందుకు వాడావంటూ తిట్టి అరిచి కేకలు పెట్టినట్లు పిర్యాదులో పేర్కోంది. ఫోటోలు తీసే వరకు ఆగలేక వెళ్లానని చెప్పిన వినిపించుకోని వారు నువ్వు వాష్‌రూం వాడావు కాబట్టి నువ్వే శుభ్రం చేయమని చెప్పగా తాను ఒప్పుకోక క్లాస్‌కు వెళ్లినట్లు బాలిక చెప్పింది. దీనిపై వాళ్లు కోపంతో ఉపాధ్యాయిని చారులత దృష్టికి తీసుకుని వెళ్లారు. ఆమె పిలిపించి జరిగిన విషయం కళ్లు మూసుకుని జరిగింది జరిగినట్లు చెప్పమని ఆదేశించింది. జరిగినదంతా విద్యార్థిని చెప్పగా కళ్లు తెరుస్తూ చెప్పావంటూ కొట్టి బాత్రూం శుభ్రం చేయమని ఆదేశించింది. గమనించిన విద్యార్థిని స్నేహితులు బాత్రూం శుభ్రం చేశారు. ఉపాధ్యాయని కొట్టిన దెబ్బల నొప్పులు తట్టుకోలేక ప్రధానోపాధ్యాయుడు అనుమతితో విద్యార్థిని ఇంటికి వెళ్లింది. ఇంటికి వచ్చిన మనవరాలుని చూసిన నాయనమ్మ మార్తమ్మ విషయం తెలుసుకుని మనవరాలుని వెంట పెట్టుకుని పాఠశాలకు వెళ్లి ప్రదానోపాధ్యాయుడికి విషయం చెప్పి ఉపాధ్యాయని చారులతను పిలిపించి అడుగగా నువ్వు ఇంటికి వెళ్లి చాడీలు చెప్పి మీ నాయనమ్మను తీసుకుని వస్తావా నీవు..నీ సోకులు చూస్తే ఎక్కువ కాలం నిలబడవు ఎవడో ఒకడితో లేచిపోతావని అసభ్యంగా మాట్లాడినట్లు విద్యార్థిని పోలీసులకు ఇచ్చిన పిర్యాదులో పేర్కోంది. ఈ విధంగా తనను అవమానించి కొట్టి గాయపరచి మానసికంగా వేదించిన వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థిని పోలీసులను కోరింది. కాగా ఈ విషయమై ఎస్సై శివయ్యను వివరణ కోరగా విద్యార్థిని పిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై విచారణ జరుపుతున్నామన్నారు.

పోస్టాఫీసులో ఖాతాదారుల నగదు స్వాహా

క్రాప పోస్టాఫీసులో ఖాతాదారుల నుంచి వివరాలు సేకరిస్తున్న పోస్టల్ అధికారులు

విశాలాంధ్ర- కొల్లూరు : పోస్టాఫీసులో పొదుపు చేసుకున్న సొమ్ము స్వాహాకు గురైన సంఘటన కొల్లూరు మండలపరిధిలోని క్రాప పోస్టాఫీసులో చోటుచేసుకుంది. కంచే చేను మేసిన చందంగా ఖాతాదారుల పొదుపు సొమ్మును భద్రం చేయాల్సిన పోస్టుమాస్టరే ఖాతాదారుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని నగదు గోల్‌మాల్ చేసి పరారవ్వడం చర్చానియాంచంగా మారింది. పోస్టల్ అదికారులు, బాధిత ఖాతాదారుల వివరాల మేరకు.. భట్టిప్రోలుకు చెందిన మురుగుడు శరత్ గత ఆరేళ్లగా క్రాప సబ్ పోస్టాఫీసులో పోస్టుమాస్టర్‌గా పనిచేస్తున్నాడు. పోస్టాఫీసులో నగదు పొదుపు చేసుకుంటున్న ఖాతాదారులు జమ చేసిన సొమ్ములను వారు తిరిగి తీసుకునే సమయంలో వేలిముద్రలు వేయించుకుని వారికి అవసరమైన మొత్తం కంటే ఎక్కువ మొత్తంలో నగదు తీసి గోల్‌మాల్‌కు పాల్పడ్డాడు. ఈనెల 9 నుంచి విదులకు హాజరవ్వకుండా మాయమవడంతో అనుమానం వచ్చిన పోస్టల్ శాఖ అధికారులు పొదుపు నగదు ఖాతాల విచారణ చేపట్టడంతో కొంత మొత్తంలో నగదు స్వాహా చేసి అదృశ్యమైనట్లు గుర్తించారు. మంగళవారం ఖాతాదారులను విచారణ చేపట్టిన అధికారులు మూడురోజుల్లో పోస్టుమాస్టర్ శరత్ ఎంతమొత్తంలో నగదు గోల్‌మాల్‌కు పాల్పడినదీ నిర్ధారించేందుకు రికార్డులు పరిశీలన జరుపుతున్నారు. భాదిత ఖాతాదారులు మాత్రం రూ. 10 లక్షల వరకు నగదు గోల్‌మాల్ జరిగినట్లు ఆరోపిస్తుండగా, పోస్టల్ అధికారులు స్వాహా చేసిన సొమ్ము లెక్కలు సిద్ధం చేసిన అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొంటున్నారు. తనిఖీలలో పోస్టల్ శాఖ ఏఎస్పి ఆర్. నూకరాజు, ఏఎస్పీఆర్ బి. వాసవి, ఇన్స్‌పెక్టర్ పి. వెంకటస్వామి పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలు



విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : గ్రంథాలయాలు విజ్ఞాన బాంధాగారాలని మండల ఎంపీపీ షేక్ బాజీ అన్నారు.55 వ గ్రంథాలయా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని చందోలు శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన పుస్తక ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అయన హాజరై మాట్లాడారు. విజ్ఞానాన్ని పెంపొందించేది గ్రంథాలయాలని ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదివినప్పుడే విజ్ఞానం పెంపొందుతుందని చెప్పారు.గ్రంథాలయ పఠనాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని అయన సూచించారు.జ్ఞాన సంపదకు పుస్తక పఠనమే సరైన ఆయుధమని, కంప్యూటర్లు నెట్లో దొరకని సమాచారం కూడా పుస్తకాల్లోనే దొరుకుతుందన్నారు.ఒక అంశానికి సంబంధించి లోతైన వివరాలు పుస్తకాల్లోనే దొరుకుతాయని తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాలను ప్రజలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కొడాలి మస్తాన్ రావు, సర్పంచ్ గౌరీదేవి విజయ్ కుమారి మునీర్, ప్రాథమిక ఆరోగ్యశాఖ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, పాఠకులు పాల్గొని పుస్తకపదర్శనంను తిలకించారు.

రక్తదానంతో ప్రాణదాతలు కావాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రక్తదానం చేయటం మరోక ప్రాణాన్ని నిలిపిన వారవుతారని రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ నారాయణభట్టు తెలిపారు. బాపట్ల విస్తరణ శిక్షణ కేంద్రంలో మంగళవారం ఆపద మిత్ర కార్యకర్తలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈటీసీ వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి డాక్టర్ రాధాకృష్ణ పోగ్రామ్ ఇంచార్జ్ చైతన్య, రేపల్లే రక్తనిధి సిబ్బంది పాల్గొన్నారు.

భారత ప్రజాస్వామ్య నిర్మాత జవహర్ లాల్ నెహ్రూ

విశాలాంధ్ర-గుంటూరు : భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసి దేశ అభివృద్ధికి శ్రీకారం చుట్టిన మహానేత మహనీయులు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని, వారి సేవలను నరసరావుపేట లోక్‌సభ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు కొనియాడారు. జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో గుంటూరులోని జన చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయ హాలులో జరిగిన జవహర్ లాల్ నెహ్రూ 134వ జయంతి సభ జరిగింది. ఈ సందర్భంగా లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయటం, మిశ్రమ ఆర్థిక వ్యవస్థను ప్రవేశపెట్టడం, పంచవర్ష ప్రణాళికతో ప్రణాళిక బద్ధ అభివృద్ధికి కృషి చేయటం, అలీన ఉద్యమానికి నాయకత్వం వహించడం, లౌకికవాద సోషలిస్ట్ భావజాలంతో భారత ప్రజలను ముందుకు నడిపిన అత్యున్నతమైన ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ కృషిని భారత ప్రజలు మరువలేమన్నారు. ప్రముఖ రచయితగా డిస్కవరీ ఆఫ్ ఇండియా, గ్లింప్స్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ, టు వర్డ్స్ ఫ్రీడం లాంటి పుస్తకాలు రచించినారన్నారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్, శాసనమండలి సభ్యులు, విప్ జంగా కృష్ణమూర్తి, ప్రోగ్రెసివ్ ఫోరం జాతీయ కార్యదర్శి సంగిరెడ్డి హనుమంత రెడ్డి, దీక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీకృష్ణ, తుళ్లూరు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

యువత పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-ఈపూరు : యువత పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని ముప్పాళ్ళ గ్రంథాలయ అధికారిని ఎస్. నాగలక్ష్మి అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం గ్రంథాలయం ఆవరణలో భారీ పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ పీఈటీ ఉపాధ్యాయులు చిరంజీవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజాభివృద్ధికి పుస్తక పఠనం తోడ్పడుతుందని, పుస్తకాల ద్వారా మేధో సంపన్నులుగా మారే అవకాశం ఉంటుందన్నారు. యువత సరైన మార్గంలో నడిచేందుకు పుస్తక పఠనం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం గ్రంథాలయాధికారిని ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ యువత చెడువ్యసనాలకు బానిసలై బంగారు భవిష్యత్తును చెడగొట్టుకోవద్దని సన్మార్గంలో నడిచి జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని, మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ఫిరంగి పురం శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో 75మంది విద్యార్థు లకు మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి పి.శిరీష్ తెలిపారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు అమ్మఒడి పథకం అంశంపై స్థానిక సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం, సెయింట్ ఆన్స్ తెలుగు మీడియం, అల్లంవారిపాలెం జడ్పి ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పోటీలు నిర్వహించామని చెప్పారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కొరివి పోతురాజు, విశ్రాంత ఉపాధ్యాయులు టి.మాథ్యూస్‌రెడ్డి గ్రంథాలయానికి ఒక బుక్, మూడు కుర్చీలు బహుకరించారన్నారు. కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ తెలుగు మీడియం ఉపాధ్యాయురాలు శిల్ప, గ్రంథాలయ సిబ్బంది జేమ్స్‌బాబు, సైదాసాహేబ్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

మధుర జ్ఞాపకాలను పదిల పరుస్తాం

విశాలాంధ్ర-గుంటూరు : 1978–79 సంవత్సరం పదవ తరగతి వరకు సిరిపురం ఉన్నత పాఠశాలలో తాము గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకునేందుకు 2023 ఫిబ్రవరి రెండవ వారంలో పెద్దఎత్తున పూర్వ విద్యార్థుల కలయిక పండుగను ఏర్పాటు చేశామని తుళ్లూరు డీఎస్పీ పోతురాజు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జి.శివ పూర్ణయ్యలు తెలిపారు. సిరిపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుకోవటం ద్వారా తమ జీవితానికి ఒక స్థిరత్వం ఏర్పడిందని చెప్పారు. ఫిబ్రవరి రెండో వారంలో జరిగే సమ్మేళనంలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులతో పాటు ప్రస్తుత గురువులను కూడా పెద్దఎత్తున సత్కరించుకోబోతున్నట్లు, జ్ఞాపకాలు నెమరు వేసుకోనున్నట్లు తెలియజేశారు. స్థానిక బ్రాడీపేటలోని ఒక హోటల్‌లో సిరిపురం జిల్లా పరిషత్ పూర్వ విద్యార్థుల సమావేశం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమ నిర్వహణ కమిటీ సభ్యులు జానీ భాష, డాక్టర్ మహేష్, చేగు సాంబశివరావు, జంపని మురళి, సాంబిరెడ్డి, కంకణాల వెంకటేశ్వరరావు, హైమావతి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

బాలల్లో మానసిక వికాసాన్ని పెంపొందించేందుకు కృషి చేసిన నెహ్రూ

విశాలాంధ్ర-తెనాలి : దేశంలో బాలల నేస్తం నాటి భారత ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ బాలల్లో మానసిక వికాసాన్ని పెంపొందించేందుకు కృషి చేశారని ఆయన జన్మదినోత్సవం సందర్భంగా చిల్డ్రన్స్ ఫిలిం సొసైటీ తెనాలిలో అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలు నిర్వహించటం అభినందనీయమని సినీ దర్శకులు, సినిమా నట శిక్షణాలయ నిర్వాహకులు చిత్తరంజన్ చెప్పారు. తెనాలి కల్చరల్ ఫిలిం సొసైటీ అనుబంధ సంస్థ చిల్డ్రన్స్ ఫిలిం సొసైటీ ఏపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవాలు రెండో రోజు మంగళవారం తెనాలి బుర్రిపాలెం రోడ్డులో వివేకానంద సెంట్రల్ స్కూల్‌లో సాయంత్రం సినీ ఏవిఎస్ చిత్ర ప్రదర్శన హాలులో జరిగాయి. ఆయన మాట్లాడుతూ బాలల సంపూర్ణ మానసిక వికాసం కోసం కళల పట్ల వారిలో అభిరుచిని పెంపొందించేందుకు ఉత్తమ బాలల సినిమాలను ఒక ప్రధాన మాధ్యమంగా చేసుకోవాలన్నారు. బాలలకు వినోదంతో పాటు బాలల చిత్రాలు విజ్ఞానాన్ని పెంపొందిస్తా్తయన్నారు. విదేశీ చిత్రాలు, ఈ చిత్రోత్సవాలలో ప్రదర్శించటం వలన భిన్న దేశాలు, భిన్న సంస్కృతులను తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. భవిష్యత్‌లో తెనాలిలో తెనాలి కళా ప్రభావాన్ని తెలియజేసి ఇచట కళాకారులతో ఒక డాక్యుమెంటరీ చిత్రాన్ని తీస్తామని చెప్పారు. వర్ధమాన నటుడు ప్రేమకమల్ మాట్లాడుతూ బాలలు భావ ప్రకటనా నైపుణ్యాన్ని అలవర్చుకోవాలన్నారు. విద్యతో పాటు అన్ని కళల్లోను ప్రావీణ్యత పొందాలన్నారు. చిన్నతనంలోనే సామాజిక విలువలు, కుటుంబ విలువలు అవగాహన కావాలన్నారు. ఈ సందర్భంగా సౌత్ కొరియా చిత్రం డాగ్స్ చిత్రం ప్రదర్శించారు. కార్యక్రమంలో తెనాలి కల్చరల్ ఫిలిం సొసైటీ ఛైర్మన్ రావిపాటి వీరనారాయణరావు, రామరాజు, బొల్లిముంత కృష్ణ, మురళీ, నీలాంబ్రం, చిన చౌదరి, జి.వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

అడవులను సంరక్షించుకోవాలి

విశాలాంధ్ర-విజయపురిసౌత్: మానవుల మనుగడ కోసం అడవులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కుసుమ కుమారి అన్నారు. విజయపురి సౌత్ రేంజ్ సెక్షన్ ఆఫీసర్‌గా కుసుమ కుమారి నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మంగళవారం నాగార్జునసాగర్‌ను సందర్శించారు. ముందుగా స్థానిక లాంచీ స్టేషన్ వద్ద మరమ్మతులకు గురైన ఫారెస్ట్ బోట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడవులను, అటవీ జంతువులను సంరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

డిసెంబర్ నాటికి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలి

విశాలాంధ్ర-మేడికొండూరు: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పాటు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న పేదలందరికీ ఇళ్ళ పథకం క్రింద చేపట్టిన ఇళ్ళ నిర్మాణ పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం పేరేచర్ల జగనన్న పేదలందరికీ ఇళ్ళ పథకం లే అవుట్ లో ఇళ్ళ నిర్మాణాల పురోగతిని కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, తాడికొండ శాసన సభ్యురాలు డా. ఉండవల్లి శ్రీదేవి, గృహ నిర్మాణ శాఖాధికారులతో కలసి పరిశీలించారు. లే అవుట్ లో ఎన్ని ఇళ్లు నిర్మాణాలకు మంజూరు అయింది, నిర్మాణంలో ఉన్న ఇళ్ళ సంఖ్య వాటిలో బిలో బేస్మెంట్ లెవల్, బేస్మెంట్ లెవల్, రూఫ్ లెవల్, ఆర్సి పూర్తి అయినవి తదితర వివరాలను హౌసింగ్ ఈఈ కలెక్టర్‌కు తెలిపారు. లే అవుట్ కు వచ్చే ప్రధాన రహదారి, ఇతర ముఖ్యమైన రహదార్ల మరమత్తులు చేపట్టాలని హౌసింగ్ ఈఈ ని ఆదేశించారు. లే అవుట్లలో ఇళ్ళ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులకు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, హౌసింగ్ పి.డి. వి.ఎస్.సాయినాథ్ కుమార్, ఈ.ఈ. శంకరరావు, నగరపాలక సంస్థ ఎస్.ఈ. భాస్కర్, ఈ.ఈ. సుందర్రామిరెడ్డి, డి.ఈ.ఈ. రమేష్ బాబు, హౌసింగ్ ఏ.ఈలు, సచివాలయ కార్యదర్శులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగంగా జరగాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు: నగరంలో టెండర్ పొందిన అభివృద్ధి పనులు వేగంగా జరగాలని, పనుల పురోగతిపై ప్రతి రోజు ఏ.ఈ.ల వారీగా నివేదిక ఇవ్వాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. మంగళవారం కమిషనర్ తమ చాంబర్‌లో నగరంలో జరుగుతున్న, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, నాడు-నేడు పనులు, తదితర అంశాలపై ఇంజినీరింగ్, విద్యుత్ శాఖ, హౌసింగ్, ఆర్అండ్‌బి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఇప్పటికే టెండర్ పొందిన పనులు ఎక్కడా మందకొడిగా జరగడానికి వీలు లేదని, పనుల వేగవంతంకు ఏ.ఈ.ల వారీగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. టెండర్ పొందినా పనులు ప్రారంభిమ్చని కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని ఎస్.ఈ.ని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు గడప గడపకు మన ప్రభుత్వం (జిజిఎంపి)లో ప్రతిపాదించిన పనులు అధిక ప్రాధాన్యతతో వేగంగా చేపట్టాలన్నారు. అభివృద్ధి పనులకు టెండర్ పొంది పనులు చేపట్టని కాంట్రాక్టర్‌లను బ్లాక్ లిస్ట్‌లో చేర్చడం, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్.ఈ.ని ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, ఎస్.ఈ. భాస్కర్, ఈ.ఈ.లు కొండారెడ్డి, సుందర్రామిరెడ్డి, ఏ.డి.హెచ్. రామారావు, ఏపిసిపిడిసిఎల్ ఈ.ఈ. శ్రీనివాసబాబు తదితరులు పాల్గొన్నారు.

బహుళ అంతస్తున భవనాలు ప్లాన్ ప్రకారమే నిర్మాణం చేసుకోవాలి

నగరంలో బహుళ అంతస్తు భవనాలు నగరపాలక సంస్థ నుండి అనుమతి పొందిన నిర్దేశిత ప్లాన్ ప్రకారమే నిర్మాణం చేసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణం చేస్తే ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ (ఓసి) జారీ చేయబోమని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ చంద్రమౌళి నగర్‌లో ఎన్.ఓ.సి.కి దరఖాస్తు చేసుకున్న భవనాలను లేజర్ మెజరింగ్ మెషిన్ ద్వారా కొలతలను పరిశీలించి పట్టణ ప్రణాళిక అధికారులకు తగు ఆదేశాలు జారి చేశారు. పర్యటనలో సిటి ప్లానర్ మూర్తి, ఏ.సి.పి. బాబురావు, టి.పి.ఎస్.లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

న్యాయ విభాగ కమిటీని నియమించిన బొల్లా

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ న్యాయ విభాగానికి కమిటీని స్థానిక శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మంగళవారం ఏర్పాటు చేయడం జరిగినది.

వినుకొండ నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది గరికపాటి సురేష్ కుమార్, ఉపాధ్యక్షులుగా గంధం హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా దుగ్గపోగు విజయ్, సంయుక్త కార్యదర్శిగా నెక్కంటి నాగరాజు, కోశాధికారిగా సాంబశివ నాయక్, అధికార ప్రతినిధిగా నేలపట్ల అశోక్ బాబు, కార్యనిర్వహణ కార్యదర్శిగా నీలం శేఖర్ బాబు, కార్యవర్గ సభ్యులుగా రెడ్డి నాగ పద్మ, భవనం కాలేశ్వరరెడ్డి, వై.చిరంజీవి, ఏ.మల్లిఖార్జున రెడ్డిలను బొల్లా బ్రహ్మనాయుడు నియమించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ న్యాయ సంబంధమైన విషయాల పట్ల సమస్యల పట్ల అవగాహన కలిగిన, పార్టీకి నిబద్ధత కలిగిన న్యాయవాదులను అన్ని వర్గాల వారికి ప్రాధాన్యతను కల్పిస్తూ కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగినది పార్టీ తరపున ప్రభుత్వం తరపున జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో ఎదురయ్యే న్యాయపర సమస్యలను అధిగమిస్తూ అభివృద్ధివైపు పేదలవైపు న్యాయ సేవలు బలంగా పార్టీ పరంగా అందించాలని కోరుతూ నూతన కమిటీ సభ్యులకు బొకేలను అందజేస్తూ అభినందనలు తెలిపారు. నూతన కమిటీకి సీనియర్ న్యాయవాదులు చాగంటి వీరాంజనేయులు, ముట్లూరి ఎలీషా బాబు, జెట్టి తిరుపతిరావు, కొత్తకోట హనుమంతరావు, తదితర న్యాయవాదులు నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు.

ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో సంతగుడిపాడు, రొంపిచర్ల శాఖా గ్రంథాలయాలలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండవరోజు అయిన మంగళవారం జరిగిన పుస్తక ప్రదర్శన కార్యక్రమం ఆకట్టుకుంది. ఆయా శాఖా గ్రంథాలయాలలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలో జనరల్ నాలెడ్జ్, విద్య, వైద్య, విజ్ఞాన, సాంకేతిక రంగాలకు సంబంధించిన పుస్తకాలు ఆకట్టుకున్నాయి. ఆయా గ్రామాల్లో గల మండలపరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పుస్తక ప్రదర్శనలో పాల్గొని ఆసక్తికరంగా పుస్తకాలను తిలకించారు. పుస్తక ప్రదర్శన వలన కలుగు ప్రయోజనాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖా గ్రంథాలయాల అధికారులు వజ్రాల ప్రవీణ్ కుమార్, జి. సుబ్బారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సినీనటులు కృష్ణకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు : సూపర్‌స్టార్ కృష్ణ మృతి తెలుగు చిత్రపరిశ్రమకు తీరని లోటని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి, డీసీసీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక రాజీవ్ గాంధీ కార్యాలయంలో కృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్, అంబటి రత్తయ్య, బిజినేపల్లి రాము, మల్లెల మోషే, గద్దం పాల్ విజయ్ కుమార్, మంగళంపూడి శ్రీనివాస్, ఆళ్ళ దాస్, బోడపాటి శ్రీను, కంతేటి యలమంద, ఎస్‌కే నాగూల్ మీరా, గొల్ల విజయ్, ఎస్.హద్దు, శ్రీనివాసరావు, బి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-గుంటూరు : కేంద్ర ప్రభుత్వ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్ యోజన(డీడీయూ-జీకేవై), రాష్ట్ర ప్రభుత్వ సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్(సీడప్), జడ్‌వీఎస్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లాలోని గ్రామీణ నిరుద్యోగ యువతకు పలు కోర్సులలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా వికలాంగుల సంఘం ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

మూడు నెలల కాలపరిమితితో ఎంఎస్ ఆఫీస్, డీటీపీ, ఫొటోషాప్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ కోర్సులలో ఉచిత శిక్షణతో పాటు ఉచిత వసతి, ఉచిత భోజనం కలదన్నారు. పది పాస్ అయి ఉండి 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు వారు ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ పాస్(ఫెయిల్) వారు కూడా అర్హులేనన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారికి కేంద్ర ప్రభుత్వంచే జారీ చేయబడిన సర్టిఫికేట్ ఇచ్చి ఉద్యోగ అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. వివరాలకు 8328460518, 0863-3568851 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

వలంటీర్ గణేష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని ఓబులేసునిపల్లె గ్రామ వలంటీర్ కంకర గణేష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాజానగర్ పంచాయతీ కార్యదర్శి షేక్ మునీర్ మౌలాలి మండల ప్రజాపరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి శివప్రసాద్‌కు, గ్రామ కార్యదర్శి వెంకటేష్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మౌలాలి మాట్లాడుతూ ఈ నెల 14వ తేది సాయంత్రం గణేష్ రెడ్డి తనకు ఫోన్ చేసి జయంపాడు కార్యదర్శి ఫోన్ నెంబర్ ఇవ్వాలని బెదిరింపు ధోరణిలో తనతో ఫోన్‌లో మాట్లాడారన్నారు. జయంపాడు కార్యదర్శికి కూడా ఈ విషయాన్ని తెలియజేసినట్లు చెప్పారు. వలంటీర్ తనను కులం పేరుతో దూషించడంతో పాటు కుటుంబసభ్యులను చంపుతానని బెదిరిస్తున్నాడని, అసభ్య పదజాలంతో దూషిస్తున్నాడని చెప్పారు. తనపై చర్యలు తీసుకుంటే భవిష్యత్ లోనైనా తన ప్రాణానికి హాని కలుగచేస్తానని బెదిరిస్తున్నాడని అన్నారు. తనకు రక్షణ కల్పించి వలంటీర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.వేణుగోపాల్, బీవీ దుర్గారావు, ఆర్.కళ్యాణ్ నాయక్ పాల్గొన్నారు.

హిందూ ఫార్మసీలో ఘనంగా కార్తీక సమారాధన మహోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు : విద్యార్థుల భవిష్యత్తు... కళాశాల అభివృద్ధి నిమిత్తం అమరావతి రోడ్‌లో ఉన్న హిందూ ఫార్మసీ కళాశాలలో కార్తీక సమారాధన మహోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ఆ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదన రావులు తెలిపారు. ఈ మేరకు శ్రీ లక్ష్మీ గణపతి, ధన్వంతరి, రుద్ర, చండి, నవగ్రహ హోమాలు, మహాన్యాస పూర్వక ఏకాదశ వార రుద్రాభిషేకం, దీపోత్సవం నిర్వహించారు. పూజ, హోమాలను ప్రముఖ జ్యోతిష్య సిద్ధాంతి చింతలపాటి వెంకట హరి ప్రసాద్ శాస్త్రి, వారి బృందంచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల గౌరవాధ్యక్షులు డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి, హిందూ హైస్కూల్ కౌన్సిల్ ప్రెసిడెంట్ గబ్బిట శివరామకృష్ణ ప్రసాద్, ఎస్‌విఎస్ సోమయాజి, పాలకమండలి సభ్యులు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూపర్ స్టార్ కృష్ణ మృతి తెలుగు చలనచిత్ర రంగానికి తీరని లోటు

విశాలాంధ్ర-గురజాల: సూపర్ స్టార్ కృష్ణ మృతి తెలుగు చలనచిత్ర రంగానికి తీరని లోటు అని నేషనల్ నవక్రాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కనకం శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా, రాజకీయ నాయకుడిగా ప్రజలకు సేవలు అందించి సినిమా రంగంలో ఆయన చేసిన కృషికి భారత ప్రభుత్వం నుంచి పద్మభూషణ్ అవార్డు కూడా అందుకున్నారు అని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరారు.

సినీ నటుడు కృష్ణకు నివాళి

విశాలాంధ్ర-వేమూరు : సినీ ప్రపంచంలో రారాజుగా కొన్ని ఏడబడిన సూపర్‌స్టార్ కృష్ణ మృతి సినీ ప్రపంచానికి, ఆయన అభిమానులకు తీరని లోటు అని మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు పేర్కొన్నారు. సూపర్‌స్టార్ కృష్ణ మృతికి సంతాప సూచికంగా ఆయన అభిమానులు వేమూరులో ప్రత్యేక చిత్రపటాన్ని ఏర్పాటు చేసి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా విజయబాబు టిడిపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆయనతో పాటు కృష్ణ అభిమాన సంఘం నాయకులు దొడ్డపనేని శివ నాగేశ్వరరావు, కోగంటి జగపతి, కోగంటి శ్రీనుబాబు, గొట్టుపాటి నరహరి కొండ్రు బుల్లయ్య, కోగంటి కుశలకుమార్ ఉన్నారు. అదే విధంగా సినీ నటుడు కృష్ణ మృతి పట్ల బిజెపి నాయకులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. వేముల ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారతీయ జనతా పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి మందా జనార్ధన్ మండల పార్టీ అధ్యక్షులు వెలుగుల సాంబశివరావు, వీరయ్య సంతాపాలను వ్యక్తం చేశారు. సినీ నటుడు సూపర్‌స్టాకృష్ణ మృతి పట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిపి బొలిశెట్టి ప్రభాకరరావు, దాసరి ముత్తయ్య, కృష్ణ అభిమానులు డాక్టర్ సజ్జ విశ్వనాథ్, చిలకా రాజేష్, కొండ మునియ్య, పాముల శ్రీనివాసరావులు కృష్ణ మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

తెనాలిలో : ఘట్టమనేని కృష్ణ మృతి పట్ల తెనాలి పట్టణంలో కళా సంస్థలు, కళాకారులు, ప్రముఖులు తమ ప్రగాఢ సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని మంగళవారం వేరు వేరు ప్రకటనల్లో తెలిపారు. పట్టణంలో ప్రధాన కేంద్రాల్లో కృష్ణ అభిమానులు షామినాలు వేసి చిత్రపటం వద్ద పుష్పాలుంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెనాలికి ఘన కీర్తిని తెచ్చిన సినీ నటుడు కృష్ణ మృతితో తెనాలి పట్టణం మూగబోయిందని ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేరని పేర్కొన్నారు. కళాకారులు, కళాభిమానులు, పట్టణంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఆయనకు జోహార్లు అర్పించారు. తెనాలి కల్చరల్ ఫిలిం సొసైటీ, చిల్డ్రన్స్ ఫిలిం సొసైటీ అభ్యుదయ కళాసమితి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి, వెంకటేశ్వర నాట్య మండలి, నటరాజ కళాసమితి, నృత్య కళా సంస్థలు శ్రీ వెంకటలక్ష్మీ కూచిపూడి నృత్య కళానిలయం, లక్ష్మీనారాయణ కూచిపూడి కళా సంస్థ, నటరాజ నృత్య కళాకేంద్రంలు సంతాపం తెలిపారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి, డాక్టర్ కొత్త శివరామకృష్ణప్రసాద్, డాక్టర్ భీమరవపు సాంబిరెడ్డి, అంతర్జాతీయ నాటక నటుడు ఎ.వెంకటేశ్వరరావు, బుర్రా జయలక్ష్మీ, నటీమణులు విజయలక్ష్మీ, దుర్గ, జ్యోతి తదితరులు సంతాపాన్ని ప్రకటించారు.

తెలుగు సినీపరిశ్రమ సాహసి సూపర్ స్టార్ కృష్ణ

విశాలాంధ్ర-గుంటూరు : తెలుగు సినీపరిశ్రమలో ఎన్నో నూతన అధ్యాయాలకు ఆద్యుడు, విభిన్న ప్రయోగాత్మక చిత్రాల్లో నటించటమే కాకుండా వాటిని నిర్మించి సాహసాలకు ప్రతిరూపంగా నిలిచిన గొప్ప సాహసి సూపర్ స్టార్ కృష్ణ అని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. స్థానిక శ్రీనివాసరావుతోటలోని జనసేన కార్యాలయం వద్ద కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తేనెమనసులు ద్వారా తెలుగు సినీపరిశ్రమలో అడుగుపెట్టి గూఢచారి 117 లాంటి చిత్రాల్లో కౌబాయ్‌గా, అల్లూరి సీతారామరాజు లాంటి దేశభక్తి చిత్రాల్లోనూ, కురుక్షేత్రం వంటి పౌరాణిక చిత్రాల్లోనూ నటించి దశాబ్దాలుగా కోట్లాదిమంది హృదయాల్లో కృష్ణ శాశ్వత స్థానాన్ని పొందారన్నారు. నివాళులర్పించిన వారిలో డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్, నగర కార్యదర్శి బందెల నవీన్, కోనేటి ప్రసాద్, కోలా అంజి, మెహబూబ్ బాషా, వద్దె సుబ్బారావు, దాసరి రాము, పురాణం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన వైసీపీ

విశాలాంధ్ర-మంగళగిరి : తాము అధికారంలోకి వస్తే ఏడాదికి ఐదు లక్షలు చొప్పున ఐదేళ్లలో 25 లక్షలు ఇళ్లు కట్టించి ఇస్తామని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హామీ ఇచ్చి ముఖ్యమంత్రి అయ్యాక మాట తప్పారని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. మంగళవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో చిల్లపల్లి మాట్లాడారు. మూడున్నరేళ్లలో కేవలం 1.52 లక్షల ఇళ్ళు మాత్రమే కట్టించారని అన్నారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా కేటాయించిన ఇళ్లలో మంగళగిరి వాటా ఎంతో చెప్పాలని ప్రశ్నించారు. మంగళగిరి మండలం ఆత్మకూరులో 300 గృహాలు కట్టించారని అయితే ఆ కాలనీ జనావాసాలకు దూరంగా ఉందని పాములు విషసర్పాలు సంచరిస్తున్నాయని అన్నారు. అడ్రస్ ప్రూఫ్ కూడా లేని ప్రాంతంలో జంతువులు కూడా నివసించేందుకు ఆశక్తి చూపని ప్రాంతంలో జగనన్న ఇళ్ళు అంటూ కట్టించారని అన్నారు. ఆ ప్రాంతానికి సందర్శన నిమిత్తం వెళ్లిన సందర్భంలో అక్కడ ప్రజలు సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వాపోయారని అన్నారు. నవులూరులో ఇల్లు నిర్మించి కనీస సదుపాయాలు కల్పించలేదని అన్నారు. మంగళగిరిలో నిర్మితమైన టిట్కో గృహాలను రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సందర్శించేందుకు వెళ్లామని, ఆ సమయంలో లబ్ధిదారులు ముసుగులో ఉన్న కొందరు వైసీపీ కార్యకర్తలు తమను అడ్డుకొని ఆటంకం సృష్టించారన్నారు. ఇళ్లను సందర్శించేందుకు వెళ్లడం తప్పా అని ప్రశ్నించారు. ఆ ఇళ్లకు వైసీపీ రంగులు వేశారని అన్నారు. జనసేన పార్టీని చూస్తేనే వైసీపీ భయపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల పక్షాన పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర కోఆర్డినేటర్ మునగపాటి మారుతిరావు, చేనేత విభాగం నాయకులు జంజనం వెంకట సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి విజయ్ శేఖర్, నాయకులు సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో ఏషియన్ పెయింట్స్ బ్యూటిఫుల్ హోమ్స్ ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరులో ఏషియన్ పెయింట్ వారి బ్యూటిఫుల్ హోమ్స్‌ను ఏషియన్ పెయింట్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ అమిత్ సింగల్ ప్రారంభించారు. గుంటూరు అమరావతి రోడ్డులోని ఏషియన్ పెయింట్స్ వారి బ్యూటిఫుల్ హోమ్స్ డెకర్ నాగసాయి ఏజెన్సీని మంగళవారం ఆయన జ్యోతి ప్రజ్వల చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపెయింట్స్, పేపర్స్ స్లీక్ మోడ్యులర్ కిచెన్, బాత్ సొల్యూషన్ టైల్స్, ఉడెన్ ఫ్లోరింగ్, బెడ్డింగ్ యూపీవీసీ డోర్స్ అండ్ విండోస్ ఫర్నిషింగ్స్, ఎండ్ టూ ఎండ్ హెరీమ్ డెకర్ సొల్యూషన్ బ్యూటిఫుల్ హోమ్స్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. సుమారు 4 వేల గజాల స్థలంలో బ్యూటిఫుల్ హోమ్స్ అందంగా తీర్చిదిద్దుతామన్నారు. అందమైన ఇంటికి కావాల్సిన షాపింగ్ ఇక బ్యూటిఫుల్ హోమ్స్‌లోనే ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ శ్యామ్ స్వామి, జనరల్ మేనేజర్ అభిషేక్ జైన్, డివిజనల్ మేనేజర్ మిలిన్ పవర్, రిటైల్ డివిజన్ మేనేజర్ ఆయుష్ భారత్వజ్, నాగ సాయి ఏజెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ హరి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

ఆహారపు అలవాట్లపై అవగాహన

విశాలాంధ్ర-గుంటూరు : కమ్యూనిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా మహావీర్ మెమోరియల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు 'ఆహారపు అలవాట్లు-అవగాహన' అనే కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. స్థానిక నల్లచెరువు చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రజలు, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులను కలిసి పౌష్టికాహారం విలువలను గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలు, అంగన్‌వాడీ స్కూల్స్‌లో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం పట్ల ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేసినట్లు విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్‌ను విద్యార్థులు కలిసి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

రైతుల సంక్షేమమే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర -రెంటచింతల: రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మంచికల్లు గ్రామంలో రూ.38 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న వ్యవసాయ సొసైటీ గోదాముల నిర్మాణానికి భూమిపూజ చేసి మాట్లాడారు. రాష్ట్రంలోని అన్నీ వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందచేస్తూ దేశ చరిత్రలోనే ఓ నూతన అధ్యాయాన్ని సృష్టించారన్నారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించమే కాగ బ్యాంక్ల ద్వారా రుణాలు ఇప్పిస్తూ అండదండగా ఉంటున్నారని పేర్కొన్నారు. పల్నాడు ప్రాంత అభివృద్ధికి సీఎం జగన్ ఒక మెడికల్ కళాశాల, వరికపూడిశెల, అనుపు ఫేజ్-2 మెగా టూరిజం ప్రాజెక్టులను మంజూరు. చేశారన్నారు. రైతులందరికీ ఈ గిడ్డంగి ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొట్లపాటి చంద్రారెడ్డి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, సొసైటీ అధ్యక్షులు పింగళి వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచ్లు గీదా సీతారామిరెడ్డి, గోగుల పుల్లారెడ్డి, పొట్లపాటి మల్లారెడ్డి, ఎంపీటీసీ మాచర్ల అచ్చమ్మ యాకోబు తదితరులున్నారు.